www.eenadupratibha.net

# బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (తెలంగాణ)

## సంగ్రహణాత్మక మూల్యాంకనం – II

## పదోతరగతి తెలుగు నమూనా ప్రశ్నపత్రం

## పేపర్ – II

| | | |
|---|---|---|
| **సమయం: 2 గం.45 ని.** | **పార్టు – A & B** | **గరిష్ఠ మార్కులు: 40** |

**సూచన: i)** మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2.30 గంటల సమయం జవాబులు రాయడానికి కేటాయించారు.

| | | |
|---|---|---|
| **సమయం: 2 గంటలు** | **పార్టు – A** | **గరిష్ఠ మార్కులు: 30** |

**I. అవగాహన – ప్రతిస్పందన (చదవడం– అవగాహన చేసుకోవడం)** **20 మార్కులు**

**అ) కింది పేరాను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 × 1 = 5**

వికృతాకారంతో విరుచుకుపడుతున్న తాటక చేతులను తన నిశిత బాణాలతో ఖండించాడు రాముడు. అయినా ఆవేశంతో మీదికి వస్తున్న తాటక ముక్కు, చెవులను కోసివేశాడు లక్ష్మణుడు. తాటక ఆవేశం రెండింతలైంది. తాను కనిపించకుండా వారిపై రాళ్ల వాన కురిపిస్తున్నది. ఇదంతా గమనిస్తున్నాడు విశ్వామిత్రుడు. సంధ్యాకాలం సమీపిస్తుంది. ఈ లోపే తాటకను పరలోకానికి పంపమని పురమాయించాడు. అసుర సంధ్యాకాలంలో రాక్షసులు మహాబలాన్ని పొందుతారు. ఎదుర్కోవడం కష్టం. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రాముడు శబ్దవేది విద్యను ప్రదర్శిస్తూ బాణ ప్రయోగం చేశాడు. క్షణ కాలంలో తాటక నేలపైపడి ప్రాణాలను వదిలింది. తాటక వధతో దుష్ట సంహారానికి పూనుకున్నాడు రాముడు. ఇంద్రాది దేవతలు రాముడిని స్తుతించారు. సంతుష్టుడైన విశ్వామిత్ర మహర్షి రాముడికి చాలా దివ్యాస్త్రాలను అనుగ్రహించాడు. గురువు అనుగ్రహిస్తే ఇవ్వలేనిదేమిటి? శిష్యుడు పొందలేనిదేమిటి?

**1.** తాటక ముక్కు, చెవులను కోసిందెవరు?

**2.** తాటకను పరలోకం పంపమని పురమాయించినదెవరు?

**3.** రాముడు ప్రదర్శించిన విద్య ఏది?

**4.** ఇంద్రాది దేవతలు రాముడిని ఎందుకు స్తుతించారు?

**5.** పై పేరాకు శీర్షిక నిర్ణయించండి.

**ఆ) కింది పేరాను చదివి 5 ప్రశ్నలు తయారు చేయండి.** **5 × 1 = 5**

జానపద సాహిత్యం ప్రాచీనమైంది. జానపద సాహిత్యం మౌఖిక సాహిత్యమని, మౌఖికేతర సాహిత్యమని రెండు విధాలు. మౌఖిక సాహిత్యంలో గేయాలు, కథాగేయాలు, సామెతలు, పొడుపు కథలు, జానపద కథలు అనే ఉపవిభాగాలు ఉన్నాయి. సామెతలు వచన విభాగానికి చెందినవి. తరతరాల మానవుల అనుభవాలకు సామెతలు ప్రతీకలు. సామెతల్లో పౌరాణిక, సాంఘిక సామెతలని ఇలా ఎన్నో విభాగాలు ఉన్నాయి. సామెత ప్రధాన లక్షణం సంక్షిప్తత. విస్తృతమైన భావాన్ని సామెత ఒక చిన్నవాక్యంలో వెల్లడి చేస్తుంది.

ప్రశ్నలు:

**6.** ..........................

**7.** ..........................

**8.** ..........................

**9.** ..........................

**10.** ..........................

www.eenadupratibha.net

ఇ) **కింది పద్యానికి ప్రతి పదార్థం రాయండి.** **1 × 5 = 5**

11.. సిరిలేకైన విభూషితుండె మయి భాసిల్లున్ బుధుండౌదలన్
గురుపాదానతి కేలనీగి చెవులందు న్విన్కి వక్త్రంబునన్
స్థిరసత్యోక్తి భుజంబులన్విజయమ్ముల్జిత్తం బునన్సన్మనో
హర సౌజన్యము గల్గిన న్సురభిమల్లా! నీతివాచస్పతీ!

ఈ) **కింది పద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.** **5 × 1 = 5**

తలనుండు విషము ఫణికిని
వెలయంగా దోకనుండు వృశ్చికమునకున్
దలతోక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!

12. పాముకు విషం ఎక్కడ ఉంటుంది? ( )

అ) తల ఆ) తోక ఇ) నిలువెల్లా ఈ) ఉండదు

13. తోకలో విషం దేనికి ఉంటుంది? ( )

అ) పాము ఆ) వృశ్చికం ఇ) ఖలుడు ఈ) ఏదీకాదు

14. వృశ్చికం అంటే అర్థం ఏమిటి? ( )

అ) పాము ఆ) తేలు ఇ) ఖలుడు ఈ) సుమతీ

15. నిలువెల్లా విషం ఎవరికి ఉంటుంది? ( )

అ) పాము ఆ) వృశ్చికం ఇ) ఖలుడు ఈ) అన్నీ

16. పై పద్యం ఏ శతకం లోనిది? ( )

అ) వేమన ఆ) సుమతీ ఇ) కుమార ఈ) భాస్కరా

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (10 మార్కులు)

**కిందివాటిలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2 × 5 = 10**

17. సమాజం కోసం పాటుపడిన వారిలో ఎవరి గురించి అయినా 'అభినందన వ్యాసం' రాయండి.

18. శతక మధురిమ పాఠం ఆధారంగా మనం నేర్చుకోవాల్సిన మంచి గుణాలు, ఉండకూడని గుణాలను వివరిస్తూ మిత్రుడికి లేఖ రాయండి.

19. జీవన భాష్యం గజల్‌లోని అంత్యప్రాసల ఆధారంగా వచనకవిత రాయండి.

సమయం: 30 నిమిషాలు | **పార్టు – A** | మార్కులు: 10

**III. భాషాంశాలు (వ్యాకరణం)** **10 మార్కులు**

**అ) కిందివాటికి సరైన జవాబు రాయండి.** **5 × 1 = 5**

**20.** గోలకొండ పట్టణం – ఏ సమాసం? ( )

అ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం ఆ) విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసం

ఇ) రూపక సమాసం ఈ) సంభావన పూర్వపద కర్మధారయ సమాసం

**21.** పుణ్యాంగన – ఏ సంధి? ( )

అ) త్రిక సంధి ఆ) సవర్ణదీర్ఘ సంధి ఇ) గుణ సంధి ఈ) వృద్ధి సంధి

**22.** రుగాగమ సంధికి ఉదాహరణ- ( )

అ) కాలుసేతులు ఆ) పేరవుతుంది ఇ) బుద్ధిమంతురాలు ఈ) పుట్టినిల్లు

**23.** ద్విగు సమాసానికి ఉదాహరణ- ( )

అ) భూతప్రేతములు ఆ) దశదిక్కులు ఇ) పద్మాక్షి ఈ) పుష్పగుచ్ఛం

**24.** ఒక సూర్యగణం, రెండు ఇంద్రగణాలు, రెండు సూర్యగణాలు వరసగా ఏ పద్య పాదంలో వస్తాయి? ( )

అ) ఆటవెలది ఆ) సీసం ఇ) తేటగీతి ఈ) ఉత్పలమాల

**ఆ) కిందివాటిని అడిగిన విధంగా రాయండి.** **5 × 1 = 5**

**25.** సిరి పాఠం చదివింది **(కర్మణి వాక్యం రాయండి.)**

**26.** 'బాగా చదివి గొప్పవారు కావాలి' అని ప్రధానోపాధ్యాయులు అన్నారు **(పరోక్ష కథనంలోకి మార్చండి)**

**27.** నీకు వంద వందనాలు **(ఇందులో ఉన్న అలంకారాన్ని గుర్తించి రాయండి)**

**28.** రూపకాలంకార లక్షణాన్ని తెలపండి.

**29.** భండన భీముడార్తజన బాంధవుడుజ్జ్వల బాణతూణ కో. **(ఈ పద్య పాదం ఏ పద్యానికి చెందిందో రాయండి)**

## పార్టు – B

## సమాధానాలు

20–ఈ; 21–ఆ; 22–ఇ; 23–ఆ; 24–ఇ;

**25 –** సిరి చేత పాఠం చదవబడింది.

**26 –** బాగాచదివి గొప్పవారు కావాలని ప్రధానోపాధ్యాములు అన్నారు

**27 –** ఛేకానుప్రాస అలంకారం. వంద అనే పదం అర్థభేదంతో మళ్లీ ప్రయోగించారు.

**28 –** ఉపమేయానికి, ఉపమానానికి భేదం ఉన్నా లేనట్లు చెబితే రూపక అలంకారం అంటారు.

**ఉదా:** ఉపాధ్యాయుడు జ్ఞానజ్యోతులను ప్రకాశింపజేస్తాడు

**29.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| భం డ న | భీ ము డా | ర్త జ న | బాం ధ వు | డు జ్జ్వ ల | బా ణ తూ | ణ కో |
| భ | ర | న | భ | భ | ర | వ |

ఈ పద్యపాదం ఉత్పలమాలకు చెందింది

**రచయిత: జి. అంజాగౌడ్**

www.eenadupratibha.net